ఖమ్మంలో వరద బాధితులకు బీఆర్ఎస్ తరపున నిత్యావసరాలను అందజేస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, సబితా ఇంద్రారెడ్డి, కౌశిక్‌రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్, నాగేశ్వరరావు

ఖమ్మంలో వరద బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు. చిత్రంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో వరద బాధితుడు చెప్యాల పవన్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి కొప్పుల, మాజీ ఎమ్మెల్యే దాసరి

ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలో వరదపోటుతో నష్టపోయిన పంటల పరిశీలనకు వాగులో నుంచి వెళ్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

రేవంత్ ప్రభుత్వం అట్టర్‌ఫ్లాప్

- వాతావరణశాఖ హెచ్చరించినా పట్టించుకోకే ప్రాణ, ఆస్తినష్టం
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారమివ్వాలి
- ప్రతిపక్షంపై దాడి ప్రజాపాలనా?
- ఖమ్మంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో హరీశ్‌రావు
- ప్రజలతోనే మీకు బుద్ధి చెప్పిస్తం: జగదీశ్‌రెడ్డి
- దాడిచేసిన నిందితులను అరెస్ట్ చేయాలి: పువ్వాడ
- బాధితులకు బీఆర్ఎస్ సాయం

హైదరాబాద్, సెప్టెంబర్ 3 (నమస్తే తెలంగాణ): వాతావరణశాఖ హెచ్చరించినా ప్రజలను ముందస్తుగా అలర్ట్ చేయడంలో, సహాయం అందించడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యం వల్లే పెద్దఎత్తున ప్రాణ, ఆస్తినష్టం జరిగిందని ఆరోపించారు. వరద తగ్గి 48 గంటలైనా నేటికీ కరెంట్ సరఫరా లేదని, పసిపిల్లలకు పాలు కూడా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో 9 మందిని గెలిపిస్తే కనీసం తొమ్మిది మందిని కాపాడలేకపోయారని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి వ్యంగ్యం ఎక్కువ, పనితనం తక్కువ అని ఎద్దేవా చేశారు. మృతుల సంఖ్యను కూడా కాంగ్రెస్ సర్కారు తక్కువ చూపుతున్నదని, భారీ వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా 30 మంది చనిపోతే, 16 మంది మాత్రమే చనిపోయారని చెప్తున్నదని మండిపడ్డారు. మృతుల వివరాలు తమ వద్ద ఉన్నాయని, వారి కుటుంబాలకు రూ. 25 లక్షలు, వరదలో పూర్తిగా మునిగిన ఇండ్లకు తక్షణమే రూ. 2 లక్షలు సాయం చేయాలని, పొలాల్లో ఇసుక మేటలు వేసిన రైతులకు రూ.50 వేల సాయం అందించాలని డిమాండ్ చేశారు.

కేంద్రం బడ్జెట్టు ఇస్తలేదంటే.. కేసీఆర్ భిక్ష చేయాలంటరు. రైతు రుణమాఫీ కాలేదంటే హరీశ్‌రావు ఇంటికి వెళ్లి కాగితాలు జమ చేసి ఇవ్వాలంటరు. వరదలు వచ్చినయ్ సాయం చేయాలంటే, బీఆర్ఎస్ చేయాలంటరు. సరే అన్ని మేమే చేస్తాం.. సీఎం కుర్చీలో మీరెందుకు? -హరీశ్‌రావు

మంగళవారం ఖమ్మంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో బీఆర్ఎస్ ప్రతినిధులు మాజీ మంత్రులు హరీశ్‌రావు, పువ్వాడ అజయ్, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్‌రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ నామా నాగేశ్వర్‌రావు, ఎమ్మెల్యేలు వివేక్‌గౌడ్, కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఇతర నేతలు పర్యటించారు. అనంతరం ఖమ్మంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ తరపున వరద బాధితులకు ఇతోధికంగా సహాయం అందిస్తామని చెప్పారు. బుధవారం నుంచి లారీల్లో వరద ప్రభావిత ప్రాంతాలకు నిత్యావసరాలు పంపిస్తామని చెప్పారు. కష్టాల్లో ఉన్న ప్రజలను పరామర్శించేందుకు వచ్చిన బీఆర్ఎస్ బృందంపై దాడులు చేయడం ఏమిటని నిలదీశారు. తమపై దాడిచేసిన కాంగ్రెస్ గూండాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీగా వరద బాధితులకు సహాయం అందించడానికి, ప్రభుత్వ చర్యలను పరిశీలించడానికి, ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీయానికి ఇక్కడికి వచ్చామని తెలిపారు. సీఎం వచ్చి తమను అదుకుంటారనుకుంటే కనీసం తమ బాధను కూడా వినలేదని బాధితులు వాపోయారని పేర్కొన్నారు. తమ హయాంలో మైక్‌ల ద్వారా ముందస్తుగా అలర్ట్ చేయడం, యంత్రాంగం సహాయ సహకారాలు అందించడంతో ఇంత నష్ట జరుగలేదని, ఇప్పుడు అలాంటి ప్రయత్నమేదీ జరగలేదని ప్రజలు చెప్పారని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి మోకాలికి, బోడిగుండుకు లింక్ పెట్టి పిచ్చి మాటలు మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెద్దఎత్తున వర్షాలు పడబోతున్నాయని వాతావరణశాఖ హెచ్చరించినా ప్రభుత్వం ముందుస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లే ప్రాణ, ఆస్తినష్టం భారీగా జరిగిందని చెప్పారు. అనేక ఇండ్లు పూర్తిగా నీటమునిగి రూ. దాదాపు రూ. 10 లక్షల వరకు ఆస్తినష్టం సంభవించిందని తెలిపారు. ఇంటి డాక్యుమెంట్లు, సర్టిఫికెట్లు, బియ్యం, నిత్యావసర వస్తువులు తడిసిపోయాయని కన్నీరుమున్నీరు అవుతున్నారని, కష్టపడి సంపాదించుకున్న బంగారం సైతం కొట్టుకుపోయిందని కన్నీరు పెట్టుకున్నారని తెలిపారు. పూర్తిగా ఇండ్లు మునిగిన బాధితులకు రూ.10 వేల సాయం ఏమూలకూ సరిపోదని, రూ.2 లక్షల తక్షణసాయం అందించాలని డిమాండ్ చేశారు.

తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపక్షాలపై బురద జల్లుతున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వాన్ని విమర్శించిన రేవంత్ ఇప్పుడు ప్రభుత్వంలో ఉండి కూడా ప్రతిపక్షాన్ని విమర్శిస్తున్నారు. రేవంత్‌రెడ్డివి చేతకానితనం. వరదలు వచ్చిన 24 గంటలు ఎక్కడున్నవ్. సచివాలయానికి వచ్చినవా? అధికారులతో రివ్యూలు చేసినవా? వర్షం బీభత్సం నాడు ఎక్కడున్నవ్? నీ వైఫల్యం బురదను ప్రతిపక్షాలకు అంటిస్తున్నవ్. -హరీశ్‌రావు

మృతుల సంఖ్యను తగ్గించే ప్రయత్నం

వర్షాల మృతుల సంఖ్యను కూడా ప్రభుత్వం తగ్గించాలని చూస్తున్నదని, రాష్ట్రవ్యాప్తంగా 30 మంది చనిపోతే, 16 మంది మాత్రమే చనిపోయారని చెప్తున్నదని హరీశ్‌రావు మండిపడ్డారు. ఒక్క ఖమ్మం జిల్లాలోనే తొమ్మిదిమంది చనిపోయారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చనిపోయిన వారి పేర్లను మీడియా ఎదుట హరీశ్‌రావు చదివి వినిపించారు. పాలమూరు ఎత్తిపోతల మునిగిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. సాగర్ కెనాల్ రెండు చోట్ల తెగిపోవడానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, ప్రభుత్వం సకాలంలో స్పందించి ఎస్కేప్ కెనాల్‌ను ఓపెన్ చేసి ఉంటే సాగర్ కాలువ తెగి ఉండకపోయేదని చెప్పారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేసినట్టుగా పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, చాలా చోట్ల పొలంలో ఇసుక మేటలు వేశాయని, వారికి రూ.50 వేలు ఆర్థికసాయం అందించాలని డిమాండ్ చేశారు. నాడు కేసీఆర్ బాగా ఆదుకున్నారని, సాయంచేశారని, వందల మంది ప్రజలు తమ పర్యటనలో చెప్పినట్టు పేర్కొన్నారు.

దాడులు చేయడమే ప్రజాపాలనా?

కలెక్టరేట్‌లో జరిగిన రివ్యూ మీటింగ్‌లో ముఖ్యమంత్రి సహా ముగ్గురు జిల్లా మంత్రులు, ఇద్దరు బయటి మంత్రులు ఉపన్యాసాలు కొట్టారు తప్ప సాయం అందించే ప్రణాళిక గురించి మాట్లాడారా? అని హరీశ్‌రావు నిలదీశారు. అది ప్రతిపక్షాలను తిట్టడంతోనే సరిపోయిందని విమర్శించారు. ఇక్కడి ముగ్గురు మంత్రులు ఫెయిల్ అవడంతోనే సీఎం వచ్చారని చెప్పారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఓ అమ్మాయి మీద దాడి చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ఇదా కాంగ్రెస్ పాలన, దాడులు చేయడమే ప్రజాపాలనా? అని ప్రశ్నించారు. పిచ్చి చర్యలకు, పిచ్చి చేష్టలకు దాడులకు బెదిరిపోబోమని, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో తలపెట్టిన రిటైనింగ్ వాల్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మంలో పువ్వాడ అజయ్ 3 వేల మందికి, ఎంపీ రవిచంద్ర 3 వేల మందికి, పాలేరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి కూడా వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం ఫెయిలైనా ప్రాణాలకు తెగించి పలువురి ప్రాణాలు రక్షించిన ఏడుగురిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

చిల్లరవేషాలు మానుకో రేవంత్: జగదీశ్‌రెడ్డి

దాడులతో ప్రజల చైతన్యాన్ని అణచివేయలేరని, చిల్లర వేషాలు మానుకోవాలని రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి హితవుపలికారు. పువ్వాడ కారుపై, తమపై కూడా దాడులకు యత్నించారని, రౌడీయిజం, గూండాయిజంతో తమను అణచివేయలేరని స్పష్టంచేశారు. సాయం విషయాన్ని పక్కదారి పట్టించడానికి దాడులు చేయిస్తున్నారని, ప్రతిపక్ష బృందంపై దాడియత్నం పిరికితనాన్ని నిదర్శనమని మండిపడ్డారు. నీతులు చెప్పే తుమ్మల నాగేశ్వర్‌రావు ఈ దాడిపై స్పందించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తను కాన్వాయ్ ముందుకు తోసి చంపేప్రయత్నం చేశారని, ఆ గూండాలను వెంటనే అరెస్టు చేయాలని కోరారు. 'మేము వస్తేనే మీకు లాగులు తడుస్తున్నయ్. మరి కేసీఆర్ వస్తే.. మీ పరిస్థితి ఏట్లుంటదో. మేం వస్తే ఎందుకు వణుకుతున్నవ్? ఏ రకంగా దాడి చేయిస్తవ్? ఎక్కడో కౌన్సిలర్ మరోచోటకు వచ్చి ఎలా దాడి చేస్తరు? సీఐ ఎదుటే కారుపై దాడులు ఎలా చేస్తారు? దీని సీపీ విచారణ జరిపి చర్యలు చేపట్టాలి. ఇందులో పోలీసులు పాత్రపై విచారణ జరపాలి. పర్యటనలో రాని పోలీసుల దాడి సమయంలో ఎందుకొచ్చారు? ప్రజలకు సహాయం చేస్తాం.. దాడులను పట్టించుకోం. ప్రజలతోనే మీకు బుద్ధి చెప్పిస్తాం' అని జగదీశ్‌రెడ్డి హెచ్చరించారు.

రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి

వర్షాల మృతులకు రూ. 25 లక్షల పరిహారం చెల్లించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. 'చనిపోయిన కుటుంబాలకు రూ. 25 లక్షలు ఇవ్వాలని ఇదే రేవంత్, సీతక్క ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అడిగారు. ఆ మాట ప్రకారం తక్షణమే బాధిత కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి. మాట మీద నిలబడాలని డిమాండ్ చేస్తున్నాం. వరద సహాయక చర్యల్లో కేంద్రం కూడా విఫలమైంది. ఎన్డీఆర్ఎఫ్ బృందాలను, హెలికాప్టర్లను పంపలేకపోయింది. అఖిలపక్షాన్ని రేవంత్ ఢిల్లీకి తీసుకెళ్లాలి. మోదీని నిలదీద్దాం. సహాయం ఎందుకు చేయరో అడుగుదాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల ప్రజలు బలయ్యారు' అని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు.

వీటికి భయపడితే తెలంగాణ వచ్చేదా?: పువ్వాడ

దాడులకు భయపడితే తెలంగాణ రాష్ట్రం వచ్చేదా? అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ పేర్కొన్నారు. మూడు రోజులుగా అల్లాడుతున్న మున్నేరు వరద బాధితులను పరామర్శించేందుకు వచ్చిన బీఆర్ఎస్ బృందంపై దాడి చేయడం హేయమని మండిపడ్డారు. సీఎం ప్రజలకు స్వాంతన కల్పించి ఆర్థికసాయం చేస్తారనుకొంటే రూ.10 వేలు ప్రకటించారని, అవి ఎక్కడ సరిపోతాయని నిలదీశారు. బీఆర్ఎస్ బృందంపై హత్యాయత్నం చేయడం శోభనిస్తదా? అని ప్రశ్నించారు. తక్షణం నిందితులపై చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల వద్దకు వెళ్లకుండా తమను అడ్డుకోవడం మీ తరంకాదని స్పష్టంచేశారు. ప్రజ్వాస్వామ్యవాదులు దాడులను ఖండించాలని విజ్ఞప్తిచేశారు.

మీరే నయం.. అంటూ భద్రాద్రి జిల్లా మణుగూరులో వరద బాధితుల కోసం ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు దండం పెడుతున్న వృద్ధ మహిళ

UDAY House Of Genuine Jewellery

ఉదయ్ జ్యూయలరీ ఇండస్ట్రీస్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: 2వ అంతస్తు, 3-6-307/1, 3-6-307/2, 3-6-308/1, హైదర్‌గూడ మెయిన్ రోడ్, సింపుల్ నేచురల్ సిస్టమ్స్, బషీర్‌బాగ్, హైదరాబాద్, తెలంగాణ-500004. ఫోన్: 040-48538411, ఇ-మెయిల్: info@udayjewellery.com; వెబ్‌సైట్: www.udayjewellery.com, CIN: L74900TG1999PLC080813

వీడియో కాన్ఫరెన్సింగ్ (VC) లేదా ఇతర ఆడియో విజువల్ విధానాల (OAVM) ద్వారా నిర్వహించబడు 25వ వార్షిక సర్వసభ్య సమావేశంకు సంబంధించి సమాచారం

జనరల్ సర్క్యులర్ నెం.లు.20/2020 తేది మే 5, 2020 మరియు దీనికి సంబంధించిన జారీచేయబడిన తదుపరి సర్క్యులర్స్ ఇటీవలె 9/2023 తేది సెప్టెంబర్ 25, 2023 (ఉమ్మడిగా MCA సర్క్యులర్స్‌గా రిఫర్ చేయబడును) మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (SEBI) ద్వారా జారీ చేయబడిన దాని సర్క్యులర్ నెం.SEBI/HO/CFD/CMD1/CIR/P/ 2020/79 తేది మే 12, 2020 మరియు సర్క్యులర్ నెం.SEBI/HO/CFD/CMD2/CIR/P/2021/11 తేది జనవరి 15, 2021 మరియు దీనికి సంబంధించి జారీ చేయబడిన తదుపరి సర్క్యులర్స్, ఇటీవలె సర్క్యులర్ నెం. నెం.SEBI/HO/CFD/CFD-PoD-2/P/CIR/2023/167 తేది అక్టోబర్ 07, 2023 తో చదువబడే కంపెనీల చట్టం, 2013 (''సదరు చట్టం'')లోని వర్తించు నిబంధనలు మరియు దాని క్రింద రూపొందించబడిన రూల్స్‌కు అనుగుణంగా వీడియో కాన్ఫరెన్సింగ్ (VC) లేదా ఇతర ఆడియో విజువల్ విధానాల (OAVM) ద్వారా హరిఓం ఉదయ్ జ్యూయలరీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (కంపెనీ) యొక్క సభ్యుల 25వ వార్షిక సర్వసభ్య సమావేశం (AGM) సోమవారం, 30 సెప్టెంబర్, 2024న మ.12.30 గం.(IST)కు నిర్వహించుటకు షెడ్యూల్ చేయడమైనదని తెలియజేయడమైనది.

పైన తెలిపిన సర్క్యులర్స్‌కు అనుగుణంగా, AGM నోటీసు మరియు 2023-24 వార్షిక నివేదిక కంపెనీ/ రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్/డిపాజిటరీ పార్టిసిపెంట్(లు)/డిపాజిటరీస్ వద్ద ఇ-మెయిల్ చిరునామాలు నమోదు చేసుకున్న సభ్యులు అందరికీ ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే పంపబడినది. నోటీసుతోపాటు వార్షిక నివేదిక 2023-24 కంపెనీ వెబ్‌సైట్ www.uday-jewellery.com, స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ BSE లిమిటెడ్ వెబ్‌సైట్ https://www.bseindia.com/ మరియు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ వెబ్‌సైట్ https://www.evotingindia.com/ పై కూడా లభించును. info@udayjewellery.com కు ఇమెయిల్ ద్వారా అభ్యర్థనను పంపిన సభ్యులకు వార్షిక నివేదిక 2023-24 ఫిజికల్ కాపీని కంపెనీ పంపుతుంది.

SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 44, కరస్పాండింగ్ రూల్స్‌తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 108 మరియు SEBI సర్క్యులర్ నెం.SEBI/HO/CFD/CMD/CIR/P/2020/242 తేది డిసెంబర్ 9, 2020 నియమాలకు అనుగుణంగా సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ ద్వారా ఏర్పాటుచేయబడిన సదుపాయం ద్వారా ఎలక్ట్రానిక్ విధానంలో ఓట్లు వేయుటకు వారికి వీలు కల్పిస్తూ దాని సభ్యులందరికీ రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయాన్ని కంపెనీ ఏర్పాటు చేసినది. VC/OAVM ద్వారా AGMలో హాజరై మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా రిజొల్యూషన్‌పై ఓటు వేయని మరియు ఓటు వేయకుండా నిరోధించబడని సభ్యులు AGM కాలంలో ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా ఓటు వేయుటకు అర్హులు. VC/OAVM ద్వారా AGMలో హాజరయ్యే AGM కాలంలో రిమోట్ ఇ-ఓటింగ్, ఇ-ఓటింగ్ వివరమైన సూచనలు AGM నోటీస్‌లో పేర్కొనబడినవి. వారి ఇమెయిల్ చిరునామా నమోదు చేయని సభ్యులు వారి డిపాజిటరీ పార్టిసిపెంట్స్ ద్వారా డిపాజిటరీతో ఎలక్ట్రానిక్ రూపంలో హోల్డ్ చేస్తున్న షేర్లకు సంబంధించి నమోదు చేయవల్సిందిగా మరియు ఫిజికల్ రూపంలో హోల్డ్ చేస్తున్న షేర్లకు సంబంధించి వ్రాతపూర్వకంగా: కంపెనీ RTA, బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, 306, రైట్ వింగ్, 3వ అంతస్తు, అమృత విల్లా, యశోద హాస్పిటల్ ఎదురుగా, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500082, ఇమెయిల్: bsshyd@bigshareonline.com.

ఉదయ్ జ్యూయలరీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తరపున
సం/- రితేష్ కుమార్ సంఘి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00628033

తేది: 03-09-2024
ప్రదేశం: హైదరాబాద్

మాట్లాడుతున్న మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, బీఆర్ఎస్ నాయకుడు రాకేశ్‌రెడ్డి

కాంగ్రెస్ 'విపత్తు' రాజకీయం మానుకోవాలి

మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, బీఆర్ఎస్ నేత రాకేశ్‌రెడ్డి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 3: భారీ వర్షాలకు మహబూబాబాద్ జిల్లాలో చెరువులు తెగి అనేక గ్రామాలు నీట మునిగాయని, ఈ విపత్తు సమయంలో బాధితులకు సాయం అందించాల్సింది పోయి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డి విమర్శించారు. ఈ మేరకు మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ క్యాంప్ ఆఫీస్‌లో వారు మీడియాతో మాట్లాడారు. అధికారులు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి ప్రజలను పరామర్శించకపోవడం దారుణమని పేర్కొన్నారు. వరద ముంపులో భారీగా నష్టపోయిన నెల్లికుదురు మండలం రావిరాల గ్రామాన్ని సీఎం సందర్శించకుండా వెళ్లిపోయారని ఫైర్ అయ్యారు.

బాధితులకు బంధువులా బీఆర్ఎస్

- ఆపత్కాలంలో ఓదార్పు.. ముమ్మర సహాయక చర్యలు
- ప్రభావిత ప్రాంతాల్లోనే మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, శ్రేణులు
- సర్వం కోల్పోయిన వారికి నిత్యావసర సరుకుల పంపిణీ

ఖమ్మంలో రజియాను ఓదారుస్తున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. చిత్రంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, నామా, కందాళ ఉపేందర్‌రెడ్డి

హైదరాబాద్ /ఖమ్మం/ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 3 (నమస్తే తెలంగాణ) : అనుకోని విపత్తుతో ఆగమైపోయిన కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ బంధువుగా నిలచింది. పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, శ్రేణులంతా వరద ప్రభావిత ప్రాంతాల్లోనే తిరుగుతూ బాధితులకు భరోసా ఇస్తున్నారు. ఆపదగొన్నవారిని ఓదారుస్తూ సర్వం కోల్పోయినవారికి నిత్యావసర సరుకులు అందిస్తూ ముందుకు సాగుతున్నారు. భారీ వర్షాలు ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట తదితర జిల్లాలను అతలాకుతలం చేశాయి. ఆయా ప్రాంతాల్లో బాధితులకు అండగా నిలవాలని పార్టీ అధిష్ఠానం పిలుపునిచ్చినమేరకు ముఖ్యనేతలు సహా కార్యకర్తలు సైతం కదిలారు. వరద బాధిత ప్రాంతాలకు హైదరాబాద్ నుంచి మాజీ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ నేతలు ఖమ్మం, సూర్యాపేట సహా పలు ప్రాంతాల్లో పర్యటించారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, పాడి కౌశిక్‌రెడ్డి సహా పలువురు నేతలు వదర బాధితుల పరామర్శకు వెళ్లారు. పార్టీ శ్రేణులు ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. ప్రజాప్రతినిధులే కాకుండా పార్టీ ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు సహాయ చర్యల్లో మమేకమవుతున్నారు.

ఎవరిని తట్టినా కన్నీళ్లే..

ఖమ్మం కరుణగిరి రాజీవ్ గృహకల్ప, వేంకటేశ్వరనగర్, కాలువొడ్డు, బొక్కలగడ్డ తదితర ప్రాంతాల్లో మాజీ మంత్రులు, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు శంభీపూర్‌రాజు, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎంపీ నామా నాగేశ్వర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాళ ఉపేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు వరద బాధితులను పరామర్శించారు. పార్టీ తరపున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. తమ వద్దకు వచ్చిన బీఆర్ఎస్ నేతల ఎదుట బాధితులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఖమ్మం వెంకటేశ్వరనగర్ కాలనీలో కిరాణా దుకాణ యజమాని బసవేశ్వరరావు ఇంటికి వెళ్లి పరామర్శించారు. 'వరద నష్టం రూ.8 లక్షల వరకూ ఉంటుంది. మమ్ములను ఆదుకోండయ్యా' అని వారు వేడుకున్నారు. అక్కడి నుంచి బురదలోనే బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ముందుకు సాగుతుండగా తల్లాడ మండలానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికులు ఎదురుకాగా, వారితో హరీశ్‌రావు ముచ్చటించారు. అక్కడి నుంచి ఉగ్గుబాలకృష్ణ - రాజ్యలక్ష్మి ఇంట్లోకి వెళ్లి బురదలో ఉన్న దుస్తులు, సామగ్రిని పరిశీలించారు. రాజ్యలక్ష్మి భుజాన సబితా ఇంద్రారెడ్డి చేయివేసి ఓదార్చారు. ఖమ్మంరూరల్ మండలం రాజీవ్ గృహకల్ప కాలనీలో బీఆర్ఎస్ నాయకులు గంటన్నర పాటు పర్యటించారు. తమ ప్రాంతాలకు ముఖ్యమంత్రి వచ్చి కనీసం పలకరించలేదని వాపోయారు. వరదల్లో సర్వం కోల్పోయామని, కట్టుబట్టలతో రోడ్డుమీద పడ్డామ ని, తినడానికి తిండి, తాగేందుకు నీళ్లు లేవని కన్నీటి పర్యంతమయ్యారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మోసపోయామని వాపోయారు. ఎవ్వరూ మనోధైర్యం కోల్పోవద్దని, ప్రభుత్వ మెడలు వంచి సాయం అందించే విధంగా కృషి చేస్తామని హరీశ్‌రావు హామీ ఇచ్చారు

పొలాల్లో ఇసుక పారించిన సాగర్ కాలువ

సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలంలోని రామచంద్రపురం వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాలువకు గండిపడిన ప్రదేశాన్ని హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, శంభీపూర్‌రాజు, వివేకానంద, కౌశిక్‌రెడ్డి, గాదరి కిశోర్, బొల్లం మల్లయ్య యాదవ్, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్ తదితరులు పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు తమకు జరిగిన నష్టాన్ని బీఆర్ఎస్ బృందం దృష్టికి తెచ్చారు. ఖమ్మం జిల్లా మంత్రులు నీళ్లు తీసుకుపోయేందుకు కట్టమీద పోలీసులను పెట్టి తూములు మూసివేసి గాట్లకు వెల్డింగ్ చేసి నీళ్లు పోకుండా చేశారని, కనీసం ఆ వెల్డింగ్‌ను తొలగించకే తమ పొలాలకు వరద వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. మున్నేరు వరదకు సర్వం కోల్పోయిన బాధితులకు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఖమ్మం, పాలేరు అసెంబ్లీ నియోజకవరాల్లోని పలు ప్రాంతాల వారికి సరుకులు చేరవేశారు.

ఏ అధికారీ ఇటువైపు చూడట్లేదు

వరద ముంపుతో మూడు రోజుల నుంచి అరిగోస పడుతున్నాం. ఏ ఒక్క అధికారి కూడా ఇటువైపు చూడటం లేదు. సీఎం సార్ ఇక్కడికి వచ్చి కనీసం మా వంక చూడకుండా వెళ్లిపోయిండు. ఈ ప్రభుత్వంలో మాకు ఏమాత్రమూ న్యాయం జరగడం లేదు. కనీసం వండుకోవడానికి కూడా సరుకులు లేవు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్వయంగా ట్యాంకర్ పంపించారు. ప్రభుత్వం ఉన్నాట్టా? లేనట్టా? సీఎం జీపులో ఇంటి ముందుకొచ్చి వెళ్లాడే తప్ప ఎట్లున్నరని కూడా మాట్లాడలేదు.

-రజియా, రాజీవ్ గృహకల్ప, పాన్నెకల్, ఖమ్మం రూరల్

Narbada Bezeel & Flat Diamond Jewellery

**నర్బడ జెమ్స్